

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు 8


# విద్యార్థులకు చదువులపట్ల ఆత్మవిశ్వాసం పెంచాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకుండా చదువు పట్ల ఆత్మవిశ్వాసం పెంచేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణి ముగిసిన తర్వాత అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు బాధ కలిగిస్తున్నాయని , ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నిరంతరం మానసిక అవగాహన కల్పించాలని విద్యార్థులపై విద్యాభారం, వ్యక్తిగత సమస్యలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒత్తిడి పెరుగుతోందని పేర్కొంటూ, వాటిని అధిగమించే విధంగా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.అనుభవజ్ఞులైన కౌన్సెలర్లను అందుబాటులో ఉంచి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణం కల్పించాలని తెలిపారు.ప్రతి గురుకుల విద్యాలయంలో రెండు నెలలకు ఒకసారి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవగాహన కల్పించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారువెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, వారికి చదువు పట్ల మక్కువ చూపేలా చొరవ తీసుకోవాలని



అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్లతో చైల్డ్ వెల్ఫేర్ మీటింగ్ పెట్టి పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ కల్పించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి ం పాల్గొ,న్నారు.

### ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి



**నలగొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల (మిగతా వార్త 2వ పేజీలో)

# ప్రజా వాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వరించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి నిర్లక్ష్యం లేకుండా ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ఈ సోమవారం ప్రజా వాణిలో (53 ) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 26, తక్కిన 27 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థ ల ఇంచార్జ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇంచార్జ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , చండూరు ఆర్డీవో శ్రీదేవి ,తదితరులు పాల్గొంటున్నారు.

# ఆకట్టుకున్న విపత్తుల నుండి ప్రజలను కాపాడే మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్






## పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

**కోదాడ, మేజర్ న్యూస్:**

జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, మినిస్ట్రీ ఆఫ్ హెూం ఎఫైర్స్ అలాగే తెలంగాణ ఆదేశాల మేరకు సోమవారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డు లోని పెద్ద చెరువు వద్ద విపత్తుల వచ్చినప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలను ఎలా కాపాడాలో నిర్వహించిన మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ పాల్గొని దగ్గరుండి పర్యవేక్షించారు.ముందుగా మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో భాగంగా లో పెద్ద చెరువులో అగ్ని మాపక సిబ్బంది, ఎస్డిఆర్ ఎఫ్ వాలంటీర్లు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా కాపాడాలో ప్రత్యక్షంగా మాక్ డ్రిల్ లో ప్రదర్శించారు. ఇద్దరు వ్యక్తులు చెరువులో మునిగిపోతుండగా వారిని పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి కాపాడారు, అలాగే గాయాలతో చెరువులో మునిగిపోతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి, ప్రథమ చికిత్స చేసి వెంటనే పక్కన ఉన్న హెల్త్ క్యాంప్ కి తరలించి చికిత్స అందించడం జరిగిదని, అలాగే సీరియస్ గా స్పృహ లేకుండా ఉన్న ఇద్దరు వ్యక్తులను అగ్నిమాపక ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి వారికి సిపిఆర్ చేసి వెంటనే వైద్య శిబిరానికి చేర్చి కండిషన్ సీరియస్ గా ఉన్నందువలన మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని జనరల్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని,అలాగే బహుళ అంతస్తులో భారీ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలో కూడా అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించి చూపించారు. వరదలు వచ్చి ఇండ్లు స్లాబ్ లెవల్ కి వచ్చినప్పుడు వారిని ఏ విధంగా కాపాడాలో భాగంగా షిరిడి సాయి నగర్ లో ఈ వర్షాకాలంలో ముంపు గురైన ప్రజలను నాలుగు బస్సుల ద్వారా 125 మందిని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు తరలించి వారిని ఎలా రక్షించుకోవాలో ప్రదర్శించడం జరిగినది. తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చినప్పుడు అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజల ను రక్షించడం జరిగిందని భవిష్యత్ లో కూడా వరదలు సంభవిస్తే వరదలు ఎక్కువైనప్పుడు ఎలా స్పందించాలి పడవలు, బోట్ల ద్వారా సహాయక శిబిరాలకు ఏ విధంగా చేర్చాలో ట్రైనింగ్ ద్వారా చూపించడం జరిగినదని, ద్వారా ముందస్తు ప్రణాళిక లో భాగంగా లోతట్టు ప్రాంతాలలో మునిగిన ఇండ్ల నుండి ప్రజలను సహాయక శిబిరాలకు పడవల నుండి యన్ డి ఎఫ్,ఎస్ డి ఎఫ్ బృందం వారు రక్షించేలా మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా చూపించటం జరిగిందని తెలిపారు. వరదలు వచ్చినపుడు రెవిన్యూ, ఫైర్, పోలీస్, ఇరిగేషన్, మెడికల్, మున్సిపాలిటీ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ నేడు మాక్ డ్రిల్ ద్వారా భవిష్యత్ లో ఏమైనా వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వారిని వారు సొంతంగా రక్షించుకునేలా ప్రజలకు అవగాహనా కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డీఎస్ఓ మోహన్ బాబు, డిప్యూటీ సీఈవో శిరీష, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** పదవులు శాశ్వతం కాదనీ మనం చేసే పనులే శాశ్వతం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన మునుగోడు, చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని ఎన్నికలు అయిపోయాక అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామంలో పార్టీలకతీతంగా నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమాలు అందించడంలో సర్పంచులు ముందుండాలన్నారు. మన పార్టీ కాదు అవతల పార్టీ అని ఏ ఒక్కరు కూడా అర్హులైన నిరుపేదలను విస్మరించవద్దని కోరారు. గ్రామాల అభివృద్ధి లో ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్రైమ్ రేట్ అత్యంత తక్కువగా ఉన్న నియోజకవర్గ మన మునుగోడు నియోజకవర్గం అన్నారు. ఎన్నికల అప్పుడే పార్టీలు రాజకీయాలని ఎన్నికల తర్వాత అందరూ సోదర భావంతో కలిసిమెలిసి పనిచేసుకోవాలన్నారు. ప్రతి పని ప్రభుత్వమే చేయాలంటే ఆలస్యం అవుతుందని, గ్రామాలలో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామాభివృద్ధి కోసం సమయం, నిధులు కేటాయించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలలో పేదరికం నిర్మూలించవచ్చని పిలుపునిచ్చారు. తమ సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేముల ఆడపడుచును కొంపెల్లి గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామం తరపున వెధిర బ్రదర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్నకైలాష్ నేత, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ,గ్రామ సర్పంచ్ లు పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,జీడిమడ్ల సైదులు జిడ్డిమడ్ల నిర్మల దశరథ, ఉప సర్పంచులు వెదిరే విజేందర్ రెడ్డి, పొలగోని అంజయ్య , ఉప్పునూతల సుగుణమ్మ పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగించాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**నూతన సర్పంచులుగా ఎన్నికైనవారు తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆశలను ఆకాంక్షలను నెరవేర్చేలా పరిపాలన కొనసాగించాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని శ్రీనివాసపురం, సీతారాంపురం, లక్కవరం, కల్మలచెరువు, నల్లబండగూడెం గ్రామాలకు నూతన సర్పంచ్ లుగా ఎన్నికైన కట్టా శ్రీనివాసరావు, అద్దంకి సైదేశ్వరరావు గౌవిని లింగస్వామి,బచ్చలకూరి శ్రీనివాస్,తోడేటి గోపి ల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ తో కలసి హాజరై నూతన సర్పంచులుగా వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నారై యలమంచిలి శ్రీనివాస్ చౌదరి,కట్టా హరీష్ లు శ్రీనివాసపురం గ్రామ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతూ పేద ప్రజలకు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.నూతన సర్పంచులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలా రమణారెడ్డి, మాజీ సర్పంచ్ లు యరసాని రామనరసమ్మ, పత్తిపాటి రమ్య నాగరాజు, చడుపంగు సౌజన్య నరేష్,ఉప సర్పంచ్ వీరాంజనేయులు కాచవరపు వెంగళరావు, బిఆర్ఎస్ నాయకులు కట్ట సతీష్,సాముల మట్టారెడ్డి, పాపారావు, మట్టయ్య,నరసింహారావు, నాగేశ్వరరావు జయమ్మ, వసంత, గోపి,జింకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొండ రమాదేవి ప్రమాణ స్వీకారం.!



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలంలో కంపసాగర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ రమాదేవి భాస్కర్ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ అంజి కుమార్ నూతన సర్పంచ్ రమాదేవి %డ%భాస్కర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ కంపసాగర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు.తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు జవాబుదారీతనంతో కృతజ్ఞతతో ఉంటానని వారు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్



**దేవరకొండ, మేజర్ న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదల పాలిట వరప్రదాయిని అయిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు మండిపడ్డారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ పథకం నుండి గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నించడం అత్యంత అప్రజా స్వామికమని, గాంధీ పేరు తొలగింపు రాజకీయ కుట్రనే అన్నారు. “కేవలం పేరు మార్చినంత మాత్రాన ప్రజల గుండెల్లో ఉన్న గాంధీ కుటుంబాన్ని, వారి త్యాగాలను దూరం చేయలేరు” అని ఆయన స్పష్టం చేశారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని, ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకే బీజేపీ ప్రభుత్వం ఈ కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. కరువు కాలంలో పేదలకు ఆసరాగా నిలిచే ఉపాధి పనులను కుదించి, ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల పైకి నెట్టడం దుర్మార్గమని ఆయన అన్నారు. నిధుల కేటాయింపులో కోతలు విధిస్తూ, గ్రామీణ పేదల ‘పని హక్కు’ను కేంద్రం కాలరాస్తోందని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ ప్రధాని కాగానే పథకానికి పూర్వ వైభవం తీసుకొస్తామని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకానికి మళ్లీ పాత పేరును పునరుద్ధరించి, పేదలకు పూర్తిస్థాయిలో పని కల్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## మాందాపురం సర్పంచ్‌కు సన్మానం



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని మా ందా పురం సర్పంచ్ గా రెండోసారి ఎన్నికై ప్రమా ణ స్వీకారం చేసిన శ్రీమతి దంతూరుయాదమ్మ ఆంజనేయులు గౌడ్ ని సోమ వారం స్థానిక శాసనసభ్యు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాందాపురం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి రావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం -8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, స్పెషల్ ఈఆర్వో వెంకటేశ్వర్లు, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, కనగల్ తాసిల్దార్ పద్మ ,తిప్పర్తి తహసిల్దార్ రామకృష్ణ,తదితరులు హాజరయ్యారు.

## రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** వ్యవసాయ కళాశాల భూ నిర్వాసిత రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా చూడాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మండల తహసిల్దారు బండా కవితను కోరారు. సోమవారం మండల తహసిల్దార్ కవితను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తాసిల్దారును కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, బిజెపి యువ నాయకులు బలవంత సింగ్ పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాలుగా ఒక్కడే వార్డ్ మెంబర్



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** గరిడేపల్లి మండల కేంద్రంలోని మర్రికుంట గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి వార్డు మెంబర్ గా పోటీ చేస్తూ ఓటమి తెలవని ప్రజా ప్రతినిధి కృష్ణయ్య గౌడ్ ప్రజల మన్ననలుపొందుతున్నారు. ఇప్పుడు అతని వయసు 70ఏళ్లు. వృత్తిరీత్యా గీత కార్మికుడు.అనునిత్యం ప్రజలతో ఉంటూ మంచిత నానికి మారుపేరుగా నిలిచారు. కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నన్ను ఆదరి స్తున్న నా గ్రామ ప్రజలకు నా వార్డు సభ్యులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటమండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చాకచక్యంగా తమ నైపుణ్యాలతో వివిధ రకాల గణిత ప్రయోగాలను రూపొందించి అందరిని విశేషం గా ఆకట్టుకున్నారు. తమ మేధస్సు కు తగ్గట్టుగా వివిధ గణిత పరిశోధనల నమూనాలు రూపకల్పన చేసి పాఠశాలలో ప్రదర్శనలు చేసి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను పలువురిని విద్యార్థిని విద్యార్థులు అబ్బుంపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, గణిత ఉపాధ్యాయులు కె.లావణ్య, విజయలక్ష్మి, మాధవి, శైలజ, రషీద్,అలీం ,మల్లేష్, పూనం దాస్, ఉమారాణి, వినోద, కరుణ ,శ్రావణి, శ్వేత, మమత, సంధ్య , ఫారియా , టి. లావణ్య, ఎస్. ఉమారాణి, అనూష, కవిత పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ



మోత్కూర్,మేజర్ న్యూస్:హైదరాబాద్ మియాపూర్ లో ఈ నెల 21 జరిగిన ఆల్ స్టైల్స్ జాతీయస్థాయి కరాటే పోటీలలో మోత్కూరుకు చెందిన స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వివిధ గోల్డ్, సిల్వర్,బ్రాంజ్ మెడల్స్ సాధించి ప్రతిభ కనబరిచారని సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్లాక్ బెల్ట్ సీనియర్ అమ్మాయిల కరాటే విభాగంలో ఎన్ సాక్షి గోల్డ్ మెడల్, బి రేణుశ్రీ సిల్వర్ మెడల్ సాధించగా, జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో సి హెచ్ వీణ గోల్డ్ మెడల్, కె సిరిచందన సిల్వర్ మెడల్,సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో ఎం అద్వైత గోల్డ్ మెడల్, సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ అబ్బాయిల స్పారింగ్ విభాగంలో కె శివ కృష్ణ గోల్డ్ మెడల్, బి శ్రీరామ్ సిల్వర్ మెడల్ సాధించారు. సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ అబ్బాయిల కటావిభాగంలో బి శ్రీమాన్ గోల్డ్ మెడల్, బ్రౌన్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఎన్ సోనాక్షి గోల్డ్ మెడల్, బి లలిత సిల్వర్ మెడల్, డి సహస్ర బ్రాంజ్ మెడల్ సాధించగా, సీనియర్ బ్రౌన్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఏం విమల శ్రీ గోల్డ్ మెడల్, బ్లూ బెల్ట్ కటా విభాగంలో డి అనుశ్రీ, డి తనుశ్రీ, ఏ సిరివెన్నెల సిల్వర్, బ్రాంజి మెడల్స్, పరుపుల్ బెల్టు అబ్బాయిల కటావిభాగంలో ఏ ప్రేమ్ కుమార్ గోల్డ్ మెడల్, బి అక్షయ్ సిల్వర్ మెడల్, పర్పుల్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఎల్ శ్రీ శాన్వి గోల్డ్ మెడల్, సబ్ జూనియర్ పరుపుల్ బెల్ట్ అమ్మాయిల స్పారింగ్ విభాగంలో పి లేక్షశ్రీ గోల్డ్ మెడల్, బ్లూ బెల్ట్ కటావిభాగంలో బి మధుశ్రీ గోల్డ్ మెడల్, ఏ సిరివెన్నెల సిల్వర్ మెడల్,గ్రీన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో బి మనోజ్, ఏ అంజిత్ కుమార్ సిల్వర్ మెడల్, సబ్ జూనియర్ గ్రీన్ బెల్ట్ కటావిభాగంలో ఎన్ అయాన్స్ గోల్డ్ మెడల్, పి అరుష్ సిల్వర్ మెడల్ ఆరెంజ్ కటా విభాగంలో ఎండి అంజుమ్ గోల్డ్ మెడల్, ఎం.డి శుభ సిల్వర్, గ్రీన్ బెల్టు స్పారింగ్ కటా విభాగంలో పి. ఆరుష్ సిల్వర్, వైట్ బెల్ట్ కటా విభాగంలో ఆర్ చరణ్ గోల్డ్, వైట్ బెల్ట్ అమ్మాయిల కటా విభాగంలో బి .రుషిక గోల్డ్, సీనియర్ బ్లూబెల్టు కటా విభాగంలో ఆర్. సాన్విత సిల్వర్ డి శాంతి బ్రాంజ్, పరుపుల్ బెల్ట్ కటా విభాగంలో ఈ అఖిల్ తేజ్ కె రాకేష్ బ్రాంజి మెడల్స్ సాధించినట్లు తెలిపారు. సాధించారు. వివిధ విభాగాలలో పథకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ జూడో విభాగం జిల్లా కార్యదర్శి , పి బాలరాజు స్థానిక సీ ఐ సి. వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్శింహ్మా రెడ్డి, ఎం ఈ ఓ తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అభినందించారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండలపరిధిలోని విజ య రామ పురం గ్రామ పంచా యతీ నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి పిచ్చయ్య సర్పంచ్ గా సోమవారం బాధ్యత లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శైలజ నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు జవాబుదారీతనంతో కృతజ్ఞతతో ఉంటానని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ యువకులు, ప్రజలు సన్నిహితులు, బచ్చు అశోక్ కుమార్ సర్పంచ్ ని ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## ప్రమాణ స్వీకారం చేసిన ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ గా కల్వ కుంట్ల ఉపేందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి గెలిపించి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ఊరికి ఎంతో రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఏశబోయిన వెంకటేష్ వార్డు మెంబర్లు మహేష్ జమున సునీత అండమ్మ స్వామి రాజు నరేష్ మాధవి నరేష్ ఎంపీడీవో రాములు నాయక్ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కొప్పుల వెంకట్ రెడ్డి



మోటకొండూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొండాపురం గ్రామ సర్పంచ్ గా కొప్పుల వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా సర్పం చ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకుఎంతో రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి ,వార్డు సభ్యులు కొండ పంచాక్షరి, తుమ్మల సంపత్ రెడ్డి, గుడ్డేటి రమేష్ అనూష, పీసరి మీనా, కొప్పుల సుభద్ర, కొప్పుల మల్లారెడ్డి , పంజాల వనిత ,గుడ్డేటి సుభాష్ చాడ శశిధర్ రెడ్డి, సెక్రెటరీ కోలా కోటేష్ కారోబార్ సిర్పంగ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**మోత్కూర్,మేజర్ న్యూస్:** ప్రపంచం గర్వించదగ్గ భారత దేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులు గణిత అంశాలపై వివిధ రకాల ప్రదర్శనలు చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత అంశాలపై వేసిన ముగ్గులు సృజనాత్మకంగా, కళాత్మకంగా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య , రాంప్రసాద్ , ఉప్పలయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, రవిందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ ,రవికుమార్, సుధీర్ కుమార్,రామకృష్ణ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తగుళ్ల అంజయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా హాలియా మండల పరిధిలోని చింతగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా తగుళ్ల అంజయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల సహకారంతో చింతగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సర్పంచ్

తిరుమలగిరి, మేజర్ న్యూస్ : తిరుమలగిరి మండలం రాఘవపురం గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్పెషల్ అధికారి శాంతయ్య గ్రామ సర్పంచ్ దారావత్ చిరంజీవి తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తిరుమలగిరి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## కూరాకుల చిన్న రమ్మయ్య బాధ్యతల స్వీకరణ



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:**అడవిదేవులపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా కూరాకుల చిన్న రమ్మయ్య అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్యేక పాలనా అధికారి ఎంపీడీఓ మోసిన్ పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య పాల్గొని నూతన సర్పంచ్‌తో ప్రమాణం చేయించారు. కూరాకుల చిన్న రమ్మయ్య మాట్లాడుతూ, అడవిదేవులపల్లి గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో అడవిదేవులపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచులు



**కోదాడ, మేజర్ న్యూస్ :**గత సర్పంచుల పదవీకాలం ముగిసిన సుమారు 20 నెలల తర్వాత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కొత్త పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. కొత్త పాలకవర్గాల చేత స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రతి గ్రామ పంచాయతీ వద్ద పండుగ వాతావరణం తలపించేలా ప్రమాణ స్వీకారాలు జరిగాయి. కోదాడ నియోజకవర్గం లోని 120 గ్రామాలలో కొత్త సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం కొన్ని గ్రామాలలో ఊరేగింపులు నిర్వహించారు. ప్రమాణస్వీకారాల సందర్భంగా ఏ గ్రామంలోనూ ఎలాంటి చిన్న ఘర్షణలు చోటు చేసుకోలేదు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు.కొత్త పాలకవర్గాలకు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి,మాజీ ఎమ్మెల్యేబొల్లం మల్లయ్య యాదవ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

## కొలువుదీరిన నూతన సర్పంచులు..



కనగల్, మేజర్ న్యూస్: మండలంలోని నూతన సర్పంచులుగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అమ్మ గూడెం కొండ రవళి, గో గు గోవర్ధన్ రెడ్డి బాబాసాయిగూడెం, బచ్చన్న గూడెం ఎడ్ల లిఖిత, బోయినపల్లి వంపు నాగమణి, గుడివాడపల్లి కార్వింగ్ జానయ్య, చర్లగౌరారం చిలకరాల సునీత, చెట్ల చెన్నారం రావుల మల్లేష్, చిన్న మాదారం మఖ్ఖీ కంటి సునీత, ధర్వేశిపురం రాయల శేఖర్, దూరపల్లి బక్క ఎల్లమ్మ, జి ఎడవల్లి పర్సనబోయిన వెంకటేశం, ఇరుగంటపల్లి నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఇస్లాం నగర్ బోయపల్లి అనూష, జంగమయ్య గూడెం నిర్మల, నర్సింగ్ మురళీధర్ కనగల్, ఓర్సు పెంటయ్య కురంపల్లి, లచ్చగూడెం కన్నెబోయిన సైదయ్య, లింగాలగూడెం కదిర సైదులు, ఎం గౌరారం పూర లింగయ్య, మాతినేనిగూడెం కుంటి గొర్ల ప్రమీల, పగిడిమర్రి నాగవల్లి నాగమణి, పర్వతగిరి నల్గొండ రాశిరాసి ముత్తయ్య, పొనుగోడు పుల్కార వండాలు, అందుగుల సువర్ణ రామచంద్రపురం, రేగట్టే కవిత, శేర్లింగటం సురేష్, శాద్దులాపురం తంగిరాల అంతయ్య, తల కంటి గూడెం వైరు నాగమణి, తుర్కపల్లి కక్కిరేణి నలిని, రవి రాజేశ్వరి తిమ్మన్నగూడెం మర్రి రాజేశ్వరి, ఏం రెడ్డి గూడెం ఏం రెడ్డి భూపాల్ రెడ్డి, ఆయా కార్యక్రమంలో ఎంపీడీవో వేద రక్షిత, తాసిల్దార్ పద్మ, డిటి పార్వతమ్మ, ఏవో అమరేందర్ గౌడ్, నూనె జైపాల్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

# వెలిమినేడును అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా



**చిట్యాల,మేజర్ న్యూస్:** రాజకీయాలకు అతీతంగా వెలిమినేడు గ్రామ పంచాయతీ ని అన్ని విధాలా అభివ ృద్ధి చేయడానికి క ృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం నాడు స్పెషల్ ఆఫీసర్ అమరెందర్ సర్పంచ్ చంద్రారెడ్డి,ఉప సర్పంచ్ అంతటి స్వప్న లతో పాటు ఇతర వార్డు మెంబర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరరేగా చంద్రారెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి, మరోసారి సర్పంచ్‌గా గెలిపించిన వెలిమినేడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి,సేవ చేసి ప్రజల రుణం తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివ ృద్ధికి అందరి ప్రజా ప్రతినిధుల, అధికారుల సహాయ సహాకారం తీసుకుని పాలక వర్గ ఐక్యతతో ఆదర్శ గ్రామంగా తీర్చాలనే కర్త వ్యం తో పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలోసర్పంచ్‌గా పోటీ చేసిన అభ్యర్థులు అంతటి నర్సింహా, బైకాని శ్రీశైలం, మాజీ జడ్‌పిటిసి మెంబర్ ఊడగు వసంత వెంకటేశం, మాజీ సర్పంచ్ లు మద్దెలమల్లయ్య, దేశబోయిన మల్లమ్మ, మాజీ యం పి టి సి మెంబర్ లు అరూరి శ్రీను,దేశబోయిన స్వరూప నరసింహ ,మద్దెల చంద్రకళ పాల్గొన్నారు. అనంతరం నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ఇతర పాలక వర్గ సభ్యులను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల నాయకులు శీలా రాజయ్య, పంది నరేష్,అరూరి శంభయ్య, దేశబొయిన నర్సింహాలు అభినందనలు తెలిపారు.

## ప్రమాణ స్వీకారం చేసిన సంతోష్ యాదవ్



మర్రిగూడ, మేజర్ న్యూస్: ఎరగండ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం అధికారికంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారుఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మండల నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై సంతోష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మాలావత్ శారద సామ్య ప్రమాణ స్వీకారం



చింతలపాలెం మేజర్ న్యూస్: చింతల పాలెం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా మాలావత్ శారద సామ్య నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వార్డు సమానంగా అభివ ృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు. మౌలిక వసతుల అభివ ృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక ద ృష్టి సారించి, ప్రజల సహకారంతో కొత్తగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## నూతన పాలకవర్గం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేయాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు గ్రామాల అభివ ృద్దే లక్ష్యంగా పని చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం బీబీనగర్ పట్టణ కేంద్రంలో, రాఘవపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామాల్లో అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ టంటం లక్ష్మయ్య,పంజాల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం



**బీబీనగర్,మేజర్,న్యూస్:** బీబీనగర్ పట్ట ణానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని నూతన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం సర్పంచిగా ప్రమా ణస్వీకారం చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామంలో అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు అంతేకాకుండా పార్టీ లకు అతీతంగా అ పతకాలు చేరేలా నిబద్ధతతో పనిచేస్తానని ఆయన అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు మంచి కార్యక్రమాలు నిర్వహించి వారి ఎదుగుదలకు క ృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని నియోజకవర్గంలో అభివ ృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాను క ృషి చేస్తానని తెలిపారు.

## గ్రామాభివృద్ధే మా ధ్యేయం



**గుండాల, మేజర్ న్యూస్:** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ గుండాల మండలంలోని పలు గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గుండాల, వస్తాకొండూరు, పెద్ద పాడిశాల, అనంతారం, సీతారాంపురం, సుద్దాల తదితర గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గుండాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపిడిఓ చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, గ్రామ కార్యదర్శి మునోహర్ నూతన సర్పంచ్ దేవనబో యిన అయిలయ్యతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు దేవనబోయిన అయిలయ్య, గడ్డమీది మహోదయ, కాళి మంజుల వెంకన్న, రణమళ్ళ అనిత శ్రీనివాసరెడ్డి, పెండ్యాల వినోద్ కుమార్, లింగాల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. అభివ ృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారుయువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని,గ్రామాభివ ృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు.

## పల్లి సుజాత బాధ్యతల స్వీకరణ



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకీడు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా పల్లి సుజాత వైస్ సర్పంచిగా మేకల లక్ష్మి. వార్డు సభ్యులు బుర్రి సునీత, మేకల లక్ష్మి, కొండ నాగమణి, కొత్తపల్లి జ్యోతి, మీసాల రాజశేఖర్, పాత కోటి వెంకటయ్య, కుట్ర రజిత, ఎస్కే జానీ. అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలుస్వీకరించారు. పాలకీడు తహశీల్దార్ కమలాకర్ పాల్గొని నూతన సర్పంచ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచి పల్లి సుజాత మాట్లాడుతూ, గ్రామ అభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం క ృషి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారం తో పాలకీడు గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## చింతలపాలెం సర్పంచ్‌గా రామకోటి రెడ్డి బాధ్యతల స్వీకరణ



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతల పాలెం గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైన సర్పంచగా కందుల రామకోటి ఒడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ సురేందర్ రెడ్డి పాల్గొని నూతన సర్పంచ్‌తో ప్రమాణం చేయిం చారు. ప్రమాణ స్వీకారం అనంతరం కందుల రామకోటిరెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్ధ అమలు కోసం క ృషి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారం తో చింతలపాలెం గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం

**చింతలపాలెం, మేజర్ న్యూస్:**





చింతలపాలెం మండలం రేబల్లె గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా అయిల పంగు మాధవి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌గా గడ్డం రాజశేఖర్ రెడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రజలందరిని కలుపుకొని ముందుకు సాగుతా మని తెలిపారు. పారదర్శక పాలనతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## డంపింగ్ యార్డును తొలగించాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ లోని 1వ వార్డు శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డు ను అక్కడి నుండి తొలగించి, వేరే చోట కు మార్చాలని సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో చిట్యాల తహశీల్దార్ విజయ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ కంపెనీ ల వ్యర్థ పదార్థాలు, హెూటల్ లో మిగిలిన పదార్థాలు, మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను సేకరించి అక్కడ తగల పెట్టడం జరుగుతుంది అని,దాని మూలంగా చుట్టూ ఉండే పంట పొలాలు నాశన%శ% అవుతున్నాయని,ఆ మంట ద్వారా వచ్చే పొగ వల్ల ఊరిలో ఉన్న వ ృద్ధులు, చిన్న పిల్లలు, శ్వాస కోశ వ్యాది గ్రస్తులుగా అనారోగ్యనికి గురి అవుతున్నారని వినతిపత్రం లో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ తప్పకుండా అక్కడ నుండి డంపింగ్ యార్డ్ ను తీసి వేస్తాం అన్నారని అఖిల పక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సునీల్, ఎడ్ల మహాలింగం, కన్నీబోయిన మహాలింగం,కన్నబోయిన శ్రీధర్ యాదవ్, గుండాల నరేష్ గౌడ్, రుద్రవరం దశరథ, దాదే ఉపేందర్ రెడ్డి, రుద్రవరం మధు, రుద్రవరం, కన్నెబోయిన మురళి, కన్నెబోయిన హరికృష్ణరుద్రవరం శ్రీకాంత్, బట్టు నందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు ఘన సన్మానం



నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్‌: నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులను మాజీశాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు.తిప్పర్తి మండలం మామిడాల, సర్వారం, నల్గొండ మండలం లోని అన్నపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ తో కలిసి, గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పదవి స్వీకార కార్యక్రమంలో పాల్గొనిఅభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మీ మీద ఎంతో నమ్మకంతో గ్రామాల ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారని,వారి ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి మంచి నీరు,ప్రతి స్తంభానికి లైటు, ప్రతిరోడ్డు పరిశుభ్రంగా ఉంచటం, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన సర్పంచులను కోరారు. అందరు చదువుకున్న వారే సర్పంచులు అయ్యారని,గ్రామ సమస్యల పట్ల శ్రద్ధ పెట్టి పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్, మందడి సైదిరెడ్డి, కంచనపల్లి రవీందర్రావు,తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,నల్గొండపట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మారగోని గణేష్, మెరుగు గోపి,సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, కందుల లక్ష్మయ్య, శిరసవాడ సైదులు,వనపర్తి నాగేశ్వరరావు, గుర్రం వెంకటరెడ్డి ,నూతనంగా ఎన్నికైన సర్పంచులు మామిడాల కొత్తపల్లి సైదులు,తగుళ్ల శ్రీనయ్య,అన్నపర్తి.మేకల పల్లవి అరవింద్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ శ్రీకారం



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 11 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులచే సోమవారం ప్రత్యేక అధికారులు వారిచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. వేపల సింగారం సర్పంచ్‌గా చక్కెర సైదమ్మ వీరారెడ్డి, లక్కవరం గౌవిని లింగస్వామి, శ్రీనివాసపురం కట్టా శ్రీనివాసరావు, అమరవరం కర్నాటి శిరీష వీరనాగిరెడ్డి, అంజలి పురం గోలి శ్రీనివాస్, లింగగిరి మేడి సునీత రమణ, సీతారాంపురం అద్దంకి సైదేశ్వర రావు, గోపాలపురం నందిపాటి శ్రీను, బూరుగడ్డ యరగాని రాధా నాగరాజు, మర్రిగూడెం షేక్ నాజియా పాషా, కరక్కాయల గూడెం మచ్చ వెంకటేశ్వర్లు సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ లావణ్య,పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.ద

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి



చివ్వెంల,మేజర్,న్యూస్‌: నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మాజీ జడ్పీటిసి చింతమళ్ళ రమేష్.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో, పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామాల్లో అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దయాకర్ యాదవ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు నరసింహారావు, సీనియర్ నాయకుడు సుంకరి ,మాజీ సర్పంచ్ లు సుంకరి గురవయ్య, కాంగ్రెస్పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్,మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ, మాజీ నీటి సంఘము చైర్మన్లు సుంకరి రామనర్సయ్య, వీరబోయిన వీరయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లు పెద్ది అంజయ్య గౌడ్,మొలుగూరి సంజీవ్,సీనియర్ నాయకులు కొప్పు వీరస్వామి గౌడ్, వీరబోయిన అశోక,మొదటి వార్డ్,వలిశెట్టి ఆంజనేయులు,సుంకరి వెంకన్న, కొనకంచి శ్రీనివాస్,సుంకరి సురేష్, ఎక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి,ఐత రాజ్ రమ్మళ్లు,పరాల బాలస్వామి, పరాల ముత్తయ్య, జటంగి సైదులు యాదవ్, వీరబో యిన ప్రశాంత్ యాదవ్, నంద్యాల రవీంద్రర్ రెడ్డి,మున్న వెంకటేష్, కొప్పు నాగరాజు, పెద్ది సాయి రామ్, పరాల సాయి, చింతల కిరణ్ కుమార్, మున్న సతీష్ యాదవ్,బొల్లికొండ గోపి,పరాల మల్లికార్జున యదవ్, పరాల లింగుస్వామి యాదవ్,తండ సతీష్ గౌడ్,కొప్పు లింగరాజు గౌడ్,వడ్లకొండ హరీష్, గౌడ్, దొనకొండ మురళి,కొప్పు శివ గౌడ్,దారోజు వినోద్ చారి,అమరాపు చంటి, మొలుగూరి జనయ్య,మొలుగూరి నవీన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్‌: నిరుపేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండ పట్టణంలో తులసి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన “ఆరోగ్య”మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ వైద్యరంగంలో చాలా వెనుకబడి ఉందన్నారు.రోజురోజుకు జనాభా విపరీతంగా పెరుగుతున్న కొద్దీ రోజుకో కొత్త రోగాలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. వైద్యులు రోజుకో కొత్త కొత్త సవాళ్ళను ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో ఏ చిన్న జబ్బు చేసిన హైదరాబాద్,విజయవాడ లాంటి పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని,అనేక ఇబ్బందులు పడేవారని తెలిపారు.నేడు మన జిల్లాలోను అన్ని రకాల ఆసుపత్రులు వచ్చి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిసి గుమ్ముల మోహన్ రెడ్డి, ఆసుపత్రి నిర్వాహకులు రమావతు లాలు,రామావత్ గౌతం,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా.రమేష్ వైద్యులు,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ మంజుల ప్రమాణస్వీకారం



మేళ్లచెర్వు, మేజర్ న్యూస్‌: మేళ్లచెరువు మండలం జగ్గ తండా గ్రామ సర్పంచిగా బానోత్ మంజుల సుధాకర్ నాయక్ ప్రమాణం చేశారు.ద

## శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



కోదాడ, మేజర్ న్యూస్‌: కోదాడ పట్టణంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించుకుని జాతీయ మ్యాథమెటిక్స్ డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గణిత శాస్త్ర విభాగం సారథ్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థుల గణిత ప్రతిభను మెరుగుపరుస్తాయని, పోటీ పరీక్షలకు ప్రేరకంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, విద్యార్థులను అభినందించినారు. క్విజ్ పోటీ విజేత విద్యార్థుల ప్రథమ స్థానం హరి, మణికంఠ ,జగదీష్ ,మై మూన్, విశాల్ ద్వితీయ స్థానం లో అచ్యుత్, రహమతుల్లా, గోపీచంద్ , పవన్ లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ కార్యక్రమ నిర్వాహకులు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాండురంగా చారి, ఖాజామీయా , వేణు కుమార్, ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస రావు, సక్రు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



చింతపల్లి, మేజర్ న్యూస్‌: చింతపల్లి మండలం పాలెం తండా సర్పంచ్ గా నేనావత్. లక్ష్మి ప్రమాణస్వీకారం చేశారు. ఉప సర్పంచ్ గా ఇస్లావత్. బూరి, వార్డ్ నెంబర్లు గా సభావత్ .రాజేష్ సభావత్. రామోజీ, సరోజ, పద్మ, శ్రీలక్ష్మి, లక్ష్మి, శ్రీశైలం ,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్. దశరథ, నరసింహా, రాములోరు, తేజు తదితరులు ఉన్నారు.

## రాపోలు యాదగిరి పదవి ప్రమాణ స్వీకారం



మర్రిగూడ, మేజర్ న్యూస్: శివన్నగూడ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు యాదగిరి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు నూతన సర్పంచ్ రాపోలును ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివన్నగూడ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు జవాబుదారీతనంతో కృతజ్ఞతతో ఉంటానని ఆయా పేర్కొన్నారు. అనంతరం రాపోలు యాదగిరి తాసిల్దార్ శ్రీనివాసులకి, ఎంపీడీవో మునయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధే మా ధ్యేయంఃనల్లపాటి ప్రమీల





## -తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం

**మునగాల, మేజర్ న్యూస్:** :గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ మునగాల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, స్థానిక తహసిల్దార్ సరిత వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచి వార్డ్ నెంబర్లకు కొన్ని సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ అభివృద్ధికై గ్రామ పంచాయతీకి ఐదు లక్షల రూపాయలు నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ నుంచి ఐదు సంవత్సరాలకు గాను 25 లక్షల గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు,ఈసందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తామని ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా నాయకుడు కొడాల వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** లీడర్ అంటే కద్దర్ చొక్కా తొడుక్కుని కారులో తిరిగేవారు కాదు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వారే లీడర్. ప్రజల వెంటే ఉంటూ ప్రజా క్షేత్రంలో ఉండే లీడర్ కొడాల వెంకట్ రెడ్డి. రాజుపేటతండా గ్రామపంచాయతీ ప్రజల గుండెల్లో నుంచి వచ్చిన ప్రజా నాయకుడికి సోమ వారం గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం అంగరంగ వైభవంగా బాధ్యతల స్వీకరణ మహోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యాలయంకు భారీర్యాలీగా వెళ్లారు. ఎంపీడీవో మునయ్య కోడాల వెంకట్ రెడ్డిని సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయించారు. పదవి లేనప్పుడే కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ తో అలుపెరుగని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అతి చేరువయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆయన స్ఫూర్తి తోటే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచిగా నియమితులైన సందర్భంగా మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షుడు కొడాల అల్వాల్ రెడ్డి, గ్రామ యువత, ప్రజలు వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెరుమళ్ళ మౌనిక, సర్పంచ్ ప్యానెల్ మెంబర్స్ తదితరులు ఉన్నారు.

# మండల వ్యాప్తంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం

చింతపల్లి, మేజర్ న్యూస్ః



చింతపల్లిఃమండల వ్యాప్తంగా సర్పంచులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన సర్పంచ్‌లను స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉపసర్పంచ్, వార్డు నెంబర్ల చే ప్రమాణ స్వీకారం చేయించారు. గోడకొండ్ల లో కాశగోని .వెంకటయ్య సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్ గా ఖలీల్ బేగ్, 13 మంది వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. పోలపల్లి రామ్ నగర్ లో సర్పంచ్ గా దొంతం యాదమ్మ, ఉప సర్పంచ్ గా పోలే .రాజు, వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. చాకలి శేరిపల్లి గ్రామంలో సర్పంచ్ గా మాచర్ల .శ్రీశైలం, ఉపసర్పంచ్ గా పగడాల. వెంకటయ్య ,వార్డు నెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. పాలెం తండాలో సర్పంచ్ గా నేనావత్. లక్ష్మి , ఉప సర్పంచ్ గా ఇస్లావత్ . బూరి, వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మదనాపురం గ్రామంలో సర్పంచ్ గా జంగిటి. విజయలక్ష్మి, ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు.తీదేడు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాకరించాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల .స్వప్న శేఖర్ అన్నారు.సోమవారం ఆమె ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు.సర్పంచ్, పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన .వెంకటయ్య యాదవ్,వార్డు సభ్యులు బొడ్డు. పార్వతమ్మ యాదగిరి,మాదగోని. కృష్ణ గౌడ్,గంటెల. అలివేలు సోమయ్య,దాసరి. కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్,ధరణిపతి. రమణారావు,సందె. లక్ష్మయ్య,మర్ల. యాదయ్య యాదవ్,శివర్ల .పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు తదితరులున్నారు. కురుమేడు గ్రామంలో సర్పంచ్‌గా చెన్నమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. తక్కలపల్లిలో మెడపు. అంజయ్య ప్రమాణ స్వీకారం చేశారు, రోటిగడ్డ తండాలో నేనావత్ .రాజు సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు.

# ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో గొర్రెలకు మేకల నట్టల నివారణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ డైరెక్టర్ జివి రమేష్, నూతన సర్పంచ్ జేరిపోతుల భారత్ గౌడ్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం నల్గొండ జిల్లా జాయింట్ డైరెక్టర్ జివి రమేష్ మాట్లాడుతూ ఈనెల 22 నుంచి 31 తారీకు వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు గొర్రెలు మేకలు నటల మందు తాపడం వల్ల గొర్రెలు, మేకలు బలిష్టంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఆంబోతు రవి నాయక్,అమ్మనబోలు పాశువైద్యాధికారి భార్గవ్ సంతోష్ ఎల్ ఎస్ ఏ ఎన్ డి రియాజ్, ఆఫీస్సబార్డినేట్ రియాజ్ గోపాలమిత్ర భాస్కర్, నార్కట్ పల్లి పట్టణ యాదవ సంఘం, గొర్ల పెంపకం దారులు, పాల్గొన్నారు.

# వీరమల్ల శిరీష బాధ్యతల స్వీకరణ



మర్రిగూడ, మేజర్ న్యూస్: మర్రిగూడ టౌన్ గ్రామపంచాయతీఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించి నూతన సర్పంచ్ గా వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ సోమవారం గ్రామపంచా యతీ కార్యా లయంలో పదవి బాధ్యతలను స్వీకరిం చారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి యూ సుఫ్ అధికారికంగా సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ తో పదవి ప్రమాణ స్వీకారం చేయిం చారు. వారితోపాటు ఉప సర్పంచ్ మహేశ్వరం రమేష్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఉన్నత విద్య ఎంటెక్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారు వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. . తన గెలుపుకు సహకరించిన యువతకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాల అర్పించారు.

# కొలువైన నూతన పాలకవర్గం



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:**-నేరడుగొమ్ము మండల కేంద్రంలో నూతన పాలక వర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. నేరడుగొమ్ము గ్రామానికి సర్పంచ్ గా పులికంటి సుధాకర్ ,ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు అందరు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం నూతన పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఇంతటి విజయాన్ని అందించిన గ్రామప్రజలకు నూతన పాలకవర్గం ధన్యవాదములు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ పులికంటి సుధాకర్, ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను,వార్డు సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపిటిసిలు గిరి యాదయ్య,అన్నపురెడ్డి వెంకటయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్స శంకరయ్య,ముక్కమల్ల శ్రీను,ఈద నాగరాజు, సైదయ్య,శేఖర్,నాగార్జున, బలరాం, యాదయ్య,భాస్కర్,ప్రదీప్ శ్రీను,సురేష్, వినయ్,వెంకన్న,మోహన్ నాయక్, బొడ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి




బీబీనగర్,మేజర్ న్యూస్ః కొత్తగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి అన్నారు. సోమ వారం నూతనంగా ఎన్నికైన గ్రామపంచా యతీ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని,ప్రజల భాగస్వా మ్యంతో పారదర్శక ప్రణాళికతో ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సద్విని యోగం చేసుకోవాలని వారు సూచించారు.